క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా

హాలహర్వి: మండలంలో ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. వారి రాజీనామా పత్రాలను బుధవారం ఎంపీడీఓ ఆంథోనీకి అందజేశారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని గెలిపించండి



బసినేపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మద్దికెర: ఐదేళ్లుగా మనకు మేలు చేసిన ప్రభుత్వానికి మరోసారి ఓటు వేసి గెలిపించాలని మార్కెట్ యార్డు డైరెక్టర్ భద్రయ్య కోరారు. మాజీ సర్పంచ్ ప్రతాప్‌తో కలిసి ఆయన బసినేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శివప్ప, నాగభూషణం, సుందరయ్య, చౌడప్ప, కోటి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు



పూజలందుకున్న పెద్దహ్యాట వీరభద్రేశ్వరస్వామి

హొళగుంద: మండలంలోని ఆలయాల్లో బుధవారం అమావాస్యను పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి, హొళగుంద సిద్ధేశ్వరస్వామి, పెద్దహ్యాట వీరభద్రేశ్వరస్వామి తదితర ఆలయాల్లో అభిషేకాలు, మహామంగళారతి, అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. హొళగుంద సాయిబాబా మందిరం భక్తులతో కిటకిటలాడింది. ఎల్లార్తి శేక్షావలి, షాషావలి, హొళగుంద సాయిబన్న, చిణిగితాతా దర్గాల్లో భక్తులు ప్రత్యేక ఫాతెహాలు చేశారు.

ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మద్దికెర: సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి బుధవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజలు, మహామంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. దేవసేన, శ్రీవల్లి సమేతుడై కొలువు తీరగా అర్చకులు హోమాలు నిర్వహించారు.

సిద్ధేశ్వరుడికి పూజలు



స్వామి సన్నిధిలో రామాంజనమ్మ

ఆలూరు: స్థానిక కోటవీధిలోని సిద్ధేశ్వర స్వామికి వైఎస్సార్‌సీపీ ఆలూరు అభ్యర్థి బుసినే విరూపాక్షి సతీమణి రామాంజనమ్మ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తన భర్తకు విజయం చేకూరాలని స్వామిని కోరినట్లు తెలిపారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్

ఆలూరు రూరల్: పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగుతోంది. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల–2 ఆవరణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో మూడోరోజు బుధవారం సాయంత్రానికి 81.57 శాతం మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్, హోంఓటింగ్ కోసం 1,454 మంది దరఖాస్తు చేసుకోగా 1,372 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా గురువారం సాయంత్రం 5 గంటల వరకు సమయం పొడిగించినట్లు ఆర్ఓ రాము నాయక్ తెలిపారు.

పత్తికొండలో..

➡ పత్తికొండ రూరల్: స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో బుధవారం 486 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారిణి నీలపు రామలక్ష్మి తెలిపారు. ఇప్పటివరకు 1933 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని గురువారం పోలీసులకు, ముందుగా దరఖాస్తు చేసుకుని ఇంకా ఓటు వేయని వారికి ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తున్నామని ఆమె తెలిపారు.

పేదల ప్రభుత్వాన్ని నిలబెట్టుకుందాం



ఎస్‌హెచ్ ఎర్రగుడిలో డమ్మీ బ్యాలెట్‌తో ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న నాయకులు

కృష్ణగిరి: సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించుకుందామని ఆ పార్టీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని ఎస్‌హెచ్ ఎర్రగుడి, కృష్ణగిరి గ్రామాల్లో బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఐదేళ్లుగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి ఓటు వేయాలని కోరారు. డమ్మీ బ్యాలెట్ బాక్స్‌ల ద్వారా ఓటు వేసే విధానాన్ని తెలియజేశారు. ప్రచారంలో ఆయా గ్రామాల నాయకులు, సర్పంచ్ గిరిబాబు, ఉమర్‌బాషా, హుసేన్‌సాహెబ్, సుంకన్న, బాలమద్ది, మూలింటి మాదన్న, శివ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి



మద్దికెరలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

మద్దికెర: సీఎం జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనిత, సర్పంచ్ సుహాసిని అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బీవై రామయ్య, కంగాటి శ్రీదేవిలను గెలిపించాలని కోరుతూ వారు మద్దికెరలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐడీసీ డైరెక్టర్ వెంకటేశులు, సొసైటీ అధ్యక్షుడు శాంతన్న, మాజీ ఎంపీపీ మల్లికార్జున, మాజీ సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీలు రామకృష్ణ, ఆంజనేయులు నాయకులు కృష్ణ, ఆంజనేయులు, నాగేష్, శ్రీనివాసులు, రామాంజులు, లింగరాజు, తాలూరి వెంకటేశ్వరరెడ్డి, రోశప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కామినహాల్‌లో ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న విరూపాక్షి

కూటమి మేనిఫెస్టో బూటకం

- మరోసారి ఆశీర్వదించండి
- వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి



ఉప్పర్లపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

తుగ్గలి: కూటమి పేరుతో టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో బూటకమని వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి అన్నారు. బుధవారం రాతన, రామాపురం, ఉప్పర్లపల్లి, జి.ఎర్రగుడి గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో రోడ్‌షో నిర్వహించారు. ప్రచార రథంపైనుంచి ఆమె మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు సాధ్యం కాదని చంద్రబాబుకు తెలుసని, అయినా అధికారం కోసం ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుండటం సిగ్గుచేటన్నారు. రైతు, డ్వాక్రా రుణమాఫీ చేస్తానని 2014లో అధికారం చేపట్టి.. ఆ తర్వాత గాలికొదిలేశారని విమర్శించారు. ఐదేళ్ల పాలన తర్వాత కూడా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతున్నామంటూ అది కేవలం వైఎస్ జగన్ చేసిన మంచి పనుల వల్లే అని చెప్పారు. పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబు వస్తే ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలేవీ ఇవ్వరన్నారు. ఈ ఐదేళ్లలో నిత్యం గ్రామాల్లో తిరుగుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉన్నానని, మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పులికొండనాయక్, సర్పంచ్‌లు ప్రభాకరరెడ్డి, కమాల్‌బాషా, బనావత్ లక్ష్మి, వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు శ్రీదేవి, పుష్పావతి, నాయకులు రామచంద్రారెడ్డి, జిట్టా నాగేష్, మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, సురేంద్ర నాథరెడ్డి, రాచప్ప, చాంద్‌బాషా, నారాయణనాయక్, భీమానాయక్, రామాంజనేయులు, పాల్గొన్నారు.

పత్తికొండ మండలంలో..



నలకదొడ్డిలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీదేవి

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని అటికెలగుండు, నలకదొడ్డి, దేవనబండ, ఆర్.మండగిరి గ్రామాల్లో కంగాటి శ్రీదేవి రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆమె మాట్లాడుతూ 90 శాతం హామీలు అమలు చేసిన ఘనతను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. చంద్రబాబు మాయమాటలను నమ్మి మరోసారి మోసపోవద్దని సూచించారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడా గమనించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో అటికెలగుండు బాబుల్‌రెడ్డి, జెడ్పీటీసీ ఉరుకుందమ్మ, నలకదొడ్డి గుజ్జుల క్రిష్ణ, దేవనబండ సర్పంచు పొట్లపాటి ప్రవీణ, వైఎస్సార్‌సీపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గాంధిరెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పండి

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బి.విరూపాక్షి



కామినహాల్ గ్రామ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న విరూపాక్షి

హాలహర్వి: మరోసారి మోసం చేయడానికి వస్తున్న చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బి.విరూపాక్షి సూచించారు. బుధవారం మండలంలోని కామినహాల్, చింతకుంట, సిరిగాపురం, హాలహర్వి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం జగనన్న మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 2014లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఆ తర్వాత ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. జగనన్న ఇచ్చిన ప్రతి హామీలన్నీ నెరవేర్చారని గుర్తు చేశారు. అబద్ధాలు చెప్పే చంద్రబాబు కావాలో.. ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చే జగనన్న కావాలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, ఎంపీపీ నెట్టికంటమ్మ, శశికళ కృష్ణమోహన్, జనార్దన్‌నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రేగుల రమణ, చెన్నప్ప, మండల సచివాలయ కన్వీనర్ రంజిత్, చింతకుంట సర్పంచ్ సద్దాంహుసేన్, మాజీ ఎంపీపీ బసప్ప తదితరులు పాల్గొన్నారు.

30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని కామినహాల్ గ్రామంలో టీడీపీ నుంచి 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి బి.విరూపాక్షి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరామని, ఈ ఎన్నికల్లో విరూపాక్షి విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు. పార్టీలోకి చేరిన వారిలో చాకలి పెద్ద హుస్సేన్, చిన్న హుస్సేన్, బాలకృష్ణ, మంగలి హుసేన్, శ్రీకృష్ణ, మంగలి వీరేష, నాగరాజు, బోయ శీను, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

చిప్పగిరి: వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు డేగులహాల్, నేమల్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి విరూపాక్షికి ఓటు వేయాలని కోరుతూ కర పత్రాలను పంపిణీ చేశారు. బ్యాలెట్ నమూనాపై ప్రజలకు అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, సత్తిరెడ్డి, రామాంజనమ్మ, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆస్పరిలో మహిళలకు మేనిఫేస్టో ప్రతులను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆస్పరిలో ముమ్మరంగా ప్రచారం

ఆస్పరి: వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షికి ఓటు వేయాలని విరూపాక్షి తనయులు లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ కోరారు. బుధవారం వారు ఆస్పరిలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రతి ఇంటికి మేలు జరగాలంటే మరోసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మూలింటి రాఘవేంద్ర, కట్టెల గోవర్ధన, గుడిసె మహానంది, ప్రకాష్, దుమ్మా నరసింహులు, తిమ్మప్ప పాల్గొన్నారు.



గజ్జహళ్లిలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓటడుగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చేసిన మేలును చూసి ఓటేయండి

హొళగుంద: ఈ ఐదేళ్లలో జగనన్న చేసిన మేలును చూసి ఓటేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటర్లను కోరారు. బుధవారం ఎల్లార్తి, గజ్జహళ్లి, హొళగుంద తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కెంచప్ప, ఇమామ్‌హుసేన్, నజీర్, దర్గన్న, ఎస్కే గిరి, నర్సిరెడ్డి, ఈరన్న, సర్దార్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. గజ్జల్లి సమీపంలోని ఉపాధి పనులు చేస్తున్న కూలీను కలిసి ఓటు వేయాలని కోరారు.

ఫ్యాన్‌కు ఓటేస్తేనే సంక్షేమం, అభివృద్ధి



ఎల్ తండాలో ప్రచారంలో భాగంగా మహిళలతో మాట్లాడుతున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి జరిగాయిన, అవి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఆయన వెల్దుర్తి మండలంలోని ఎల్ నగరం తండా, దాసర దొడ్డి తండాల్లో సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ సమీర్‌కుమార్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఈనెల 13న ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య గెలుపొందేలా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలకి కోరారు. ప్రచారంలో నాయకులు స్వామినాయక్, సూరి, పేరేముల ప్రకాశ్ రెడ్డి, చక్రపాణిరెడ్డి, విక్రమ్ సింహా రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీకి బుద్ధి చెప్పండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న గట్టు ఆరిఫ్ తదితరులు

వెల్దుర్తి(కృష్ణగిరి): ముస్లిం రిజర్వేషన్ ఎత్తివేసేందుకు కుట్రపన్నిన బీజేపీతో అంటకాగిన టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పత్తికొండ మార్కెట్ యార్డు డైరెక్టర్, వెల్దుర్తి జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు గట్టు ఆరిఫ్ ప్రజలను కోరారు. బుధవారం ఆయన వెల్దుర్తిలోని ముస్లింల ఇళ్ల వద్దకు వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి కర్నూలు ఎంపీగా బీవై రామయ్యను, పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని గెలిపించాలని కోరారు. మోడల్ ఈవీఎంను చూపిస్తూ, ఫ్యాన్ గుర్తుపై ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ప్రచారంలో మత పెద్దలు తాజుద్దీన్ ఖాద్రి, అబ్దుల్లా, ఇదురుస్, ఖాసిం, వార్డు మెంబర్లు షఫి, ఇదుర్‌బాషా, నాయకులు మాబుహుసేన్, మౌళాలి, రెహమాన్, బంగ్ల షఫి, ఆర్‌ఎంపీ అమీర్, దస్తగిరి, టైలర్ ముభారక్, హాఫిజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు

ఎన్నికల ప్రచారం

తుగ్గలి: ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గురువారం మండల పరిధిలోని ముక్కెల్ల, ఎద్దులదొడ్డి, కోతికొండ, తుగ్గలి, గిరిగెట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ, సచివాలయ మండల అధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్, హనుమంతు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్‌షో..

మద్దికెర: పెరవలిలో గురువారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి రోడ్‌షోలో పాల్గొంటారని సర్పంచ్ మలికార్జున, ఉపసర్పంచ్ గోపాల్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలుహాజరుకావాలని కోరారు.

బహిరంగ సభ

చిప్పగిరి: మండల కేంద్రంలో గురువారం నిర్వహించనున్న బహిరంగ సభకు వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంటు అభ్యర్థి బీవై రామయ్య, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి విరూపాక్షి హాజరుకానున్నట్లు ఎంపీపీ జూటూరు హేమలత తెలిపారు.

➡ ఆస్పరి: మండలంలోని చిన్నహోతూరులో గురువారం వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ పెద్దయ్య తెలిపారు.

పార్టీ విజయానికి కృషి చేయండి

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి



మాట్లాడుతున్న విరూపాక్షి

ఆస్పరి: పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి సూచించారు. బుధవారం మండలంలోని బిల్లేకల్లు గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో విరూపాక్షి మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయమని కోరాలన్నారు. ఈనెల 13న రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై ఎలా వేయాలో అవగాహన కల్పించాలని కోరారు. కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బీవై రామయ్యను, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించాలని ప్రతి ఓటరును కలిసి కోరాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, సర్పంచులు శ్రీను, తోయజాక్షప్ప, నాయకులు మూలింటి రాఘవేంద్ర, పెద్దయ్య, సుంకుర రామాంజనేయులు, బసవరాజు, దత్తాత్రేయరెడ్డి, రంగన్న, సుంకన్న, రాజగోపాల్‌రెడ్డి, శివానంద, లక్ష్మీనారాయణ, హనుమంతరెడ్డి, నాగరాజు, శివమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, దుమ్మా నరసింహులు,పాండు, చిన్నాయప్ప, ఉసేని, నాయుడు పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేద్దాం

ఆలూరు: జిల్లా కేంద్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నిర్వహించే ఎన్నికల ప్రచార బహిరంగ సభను విజయవంతం చేద్దామని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు.

వర్షం మిగిల్చిన నష్టం



నేలకొరిగిని భారీ వృక్షం



పూర్తిగా దెబ్బతిన్న రేకుల షెడ్

దేవనకొండ: మండలంలోని బైరవకుంట గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వడగండ్లవాన ఆర్థిక నష్టాన్ని మిగిల్చింది. వడగండ్లు ఇంటి రేకుల పైకప్పు మీద పడడంతో పూర్తిగా దెబ్బతింది. ఈదురుగాలులకు రేకులు గాలికి ఎగిరిపోయాయి. పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు సైతం నేలకొరిగాయి. వడగండ్ల వానకు మూగజీవాలు తీవ్ర ఇబ్బంది పడ్డాయి. బహిరంగ ప్రదేశాల్లో ఉంచిన పశువులపై వడగండ్లు పడటంతో వాటి శరీరాలు ఎర్రగా కందిపోయాయి. దెబ్బదిన్న ట్రాన్స్‌ఫార్మర్లను రైతులు బుధవారం బాగు చేయించుకునే పనిలో నిమగ్నమయ్యారు.



దెబ్బతిన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

మోడల్ పోలింగ్ స్టేషన్లు ఓటర్లను ఆకర్షించేలా ఉండాలి

- అండర్ ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి



కృష్ణగిరి పోలింగ్ స్టేషన్ వద్ద ఏర్పాట్లపై ఆరా తీస్తున్న చల్లా కళ్యాణి

కృష్ణగిరి: మోడల్ పోలింగ్ స్టేషన్లు ఓటర్లను ఆకర్షించేలా ఉండాలని, ఓటింగ్ శాతం పెంచేందుకు దోహదపడాలని అండర్ ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఆదేశించారు. బుధవారం ఆమె మోడల్ పోలింగ్ స్టేషన్లుగా ఎంపిక చేసిన కృష్ణగిరి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ను, వెల్దుర్తి పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించారు. ఎన్నికల నాటికి ఆయా పోలింగ్ స్టేషన్లలో బయట, లోపల రెడ్, గ్రీన్ కార్పెట్ పరచాలన్నారు. రంగురంగుల బెలూన్లతో, తోరణాలతో ఓటర్లను స్వాగతించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సిబ్బంది సైతం డ్రెస్ కోడ్ అమలు చేస్తూ పోలింగ్ స్టేషన్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 28 పోలింగ్ స్టేషన్లను మోడల్‌గా ఎంపిక చేసి తీర్చిదిద్దుతున్నామన్నారు. ఓటర్లకు అవగాహన కల్పించడంతోపాటు, వారిని ఆకర్షిస్తూ, ఆదర్శంగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో తాగునీరు, షెడ్, టాయిలెట్లు, ర్యాంప్‌లు తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మోడల్ పోలింగ్ స్టేషన్లు ఎన్నికల రోజున పండుగ రూపాన్నిస్తాయని, ఓటర్లకు ఆహ్లాదకరమైన అనుభూతినిస్తాయన్నారు. ఆమె వెంట ఎంపీడీఓలు రాబర్ట్ విల్సన్, శివశంకరప్ప, సెక్టోరియల్ ఆఫీసర్లు (ఈఓఆర్డీలు) మురళీమోహన్, నరసింహులు ఉన్నారు.



పార్టీలో చేరిన మూసానపల్లి గ్రామస్తులతో విరూపాక్షి



నల్లచెలిమల గ్రామంలో పార్టీలో చేరిన వారితో కోట్ల హరిచక్రపాణిరెడ్డి

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న చేరికలు

ఆలూరు: మండల పరిధిలోని మూసానపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆర్.సోమన్న, శంకరప్ప, వంకాయల చితానంద, లక్ష్మన్న, మూలింటి శ్రీను హుళేబీడు సోమన్న, హరిజన సత్యన్న తదితరులు మాజీ సర్పంచ్ సోమశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

కోట్ల హరిచక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో..

దేవనకొండ: టీడీపీకి చెందిన పలువురు బుధవారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పి.కోటకొండ గ్రామానికి చెందిన కురువ పెద్దయ్య, మాల గిడ్డయ్య, బాలకృష్ణ, ఎర్రన్న, గిడ్డ లక్ష్మన్న, రాజావారితో పాటుఎ మరో 100 మంది, కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు కురువ నరసన్న, షేక్షావలి, చాంద్‌బి, బాషా, కురువ శ్రీరాములు, అడివప్పవారితో పాటు మరో 50 కుటుంబాలు, నల్లచెలిమల గ్రామానికి చెందిన విరూపాక్షిరెడ్డి, హోసూరు నరసింహులు, రవి, చిన్నపల్లి నరసింహులుతో పాటు మరో 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దివాకర్‌నాయుడు, తరుణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.